నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
16 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

శుక్రవారం 23 సెప్టెంబర్ 2022


## ఏడేళ్ల తెరాస పాలనలో...
# గుణాత్మక మార్పు

- మెడికల్ హబ్ గా మెదక్ జిల్లా ను ఏర్పాటు చేస్తాం
- రాష్ట్రంలో విద్యా, వైద్యానికే ప్రాధాన్యత
- జిల్లా ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు





మెదక్ మేజర్ న్యూస్ : తెలంగాణ లో ఏడేళ్ల పాలనకు ఎంతో గుణాత్మక మార్పు కనిపిస్తుందని రాష్ట్రం అన్ని రంగాలలో పురోగమిస్తూ సంక్షేమ పథకాలు అమలులో దేశానికే ఆదర్శంగా ముందుకెళ్తుందని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖామంత్రి తన్నీరు హరీష్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని ఆడిటోరియం లో జిల్లా పరిషద్ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన జిల్లా పరిషద్ సర్వ సభ్య ఏర్పాటు చేయగా ఈ సమావేశం కు ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది విద్య, వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత నిస్తూ కార్యక్రమాలు అమలు పరుస్తున్నదని, అధికారులు వేగవంతంగా, నాణ్యతగా పనులు చేపట్టాలని సూచించారు. అలాగే తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడాన్ని హర్షిస్తూ తీర్మానం చేసి పార్లమెంట్ కు అంబేద్కర్ పెరు పెట్టాలని అన్నారు. అలాగే ఆసరా పెన్షన్ల ను 57 ఏండ్లకు కుదించి కొత్తగా పెన్షన్లు మంజూరు చేయడాన్ని స్వాగతిస్తూ సభ తీర్మానం చేసింది. మెదక్ కు ర్యాక్ పాయింట్ రావడం పట్ల ఎరువుల కొరత లేదని, గతంలో లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరిస్తే ప్రస్తుతం 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండిస్తున్నామని, మెదక్ జిల్లా ధాన్యాగారం జిల్లాగా పేరొందిందని అన్నారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్రంలో ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు భీమా వంటి పథకాల అమలు లో ఉన్నాయని తెలిపారు. నేడు రాష్ట్రంలో కోటి 35 లక్షల పంట దిగుబడి వస్తున్నదని, దేశంలోనే ఎక్కువ పంటలు పండిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణా అని అన్నారు. సింగూరు నీళ్లను మెదక్ ,నిజామాబాద్ జిల్లాలకు అందిస్తున్నామని, కాళేశ్వరం ద్వారా భవిష్యత్ లో మరిన్ని ఫలితాలు పొందుతామన్నారు. కేంద్రం కొనం అన్న ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేశామన్నారు. కేంద్రం రైతు వ్యతిరేక ప్రభుత్వమని, అనాలోచిత నిర్ణయాలతో రైతులను విస్మరిస్తున్నదని, విదేశాలకు వ్యవసాయ ఉత్పత్తులు పంపకుండా కేంద్రం 20 శాతం సెస్ వేసిందని, బోరు బావుల దగ్గర మీటర్లు పెట్టనందుకు రూ 30 వేల కోట్లు కేంద్రం ఆపిందని అన్నారు. జిల్లాలో రైతు భీమా క్రింద చనిపోయిన రైతు కుటుంబాలకుఇప్పటికి 205 కోట్లు అందించామన్నారు. జిల్లాలో విత్తన సాగును, పామాయిల్ తోటలు పెంపకానికి రైతులను ప్రోత్సహించాలని, ఎరువుల కొరత లేకుండా చూడాలని జిల్లా వ్యవసాయాధికారి సూచించారు. అలాగే ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

మిగతా 2లో

## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు

- ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలి
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకూడదని, అధికారులు-ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం రోజు జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు రవీందర్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధులు సమస్యల పరిష్కారంలో అదే స్ఫూర్తితో పని చేయాలని కోరారు. మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన సమస్యల పరిష్కారం పై ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలని అధికారులకు ఆదేశించారు. దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా అందించే బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులు చెల్లింపు ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## 35వేలు అయితే
## 2లక్షల బిల్లు ఎలా..?

వార్డులలో అభివృద్ధి చేస్తే..
బిల్లులు చెల్లించరా...?
సభలోకి దూసుకొచ్చిన
కౌన్సిలర్ల భర్తలు



మిగతా 2లో

## గులాబీ పార్టీ
## కార్యకర్తలకే ఇండ్లు



మిగతా 2లో

## పచ్చని పల్లెల్లో..
## మద్యం చిచ్చు..!

పుట్టగొడుగుల్లా బెల్ట్ షాపులు అప్పులు చేసి మరీ తాగుతున్న మందుబాబులు
ఆగమవుతున్న మధ్య తరగతి కుటుంబాలు...
పేరుకే కిరాణం... అమ్మేది మద్యమే..!



మిగతా 2లో

# 35వేలు అయితే 2లక్షల బిల్లు ఎలా..



అందోల్ మేజర్ న్యూస్: ఇటీవల వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలకు ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లైటింగ్స్, ఇతర సామాగ్రికి 35 వేల రూపాయలు అయితే రెండు లక్షల రూపాయలు ఎలా ఎజెండా అంశంలో చేర్చుతారని ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ కౌన్సిలర్లు పట్టుబట్టారు. అందోలు?జోగిపేట మున్సిపాలిటీలో సర్వసభ్య సమావేశం గురువారం చైర్మన్ గూడా మల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశం రసాభసాగా సాగింది. సందర్భంగా ఏ జెండా అంశాలను సభ్యులకు చదివి సభ్యులకు వినిపిస్తుండగా, ఏలాంటి చర్చ జరగకుండా ఆమోదిస్తున్నట్లు వైస్ చైర్మన్ ప్రవీణ్ చెప్పడంతో కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం తెలిపారు. చర్చ జరగకుండా ఏలా ఆమోదిస్తారంటూ కాంగ్రెస్ కౌన్సిలర్లు పట్టుబట్టడంతో కొద్దిసేపు వాగ్వివాదం జరిగింది. అధికార పార్టీ కౌన్సిలర్ పట్టణ ప్రగతి మొదటి విడతలో తాను చెపట్టిన మినీ వాటర్ ట్యాంక్ బిల్లులు ఇప్పటివరకు చెల్లించలేదని, అధికార పార్టీలో ఉన్నా ఏం లాభమని 14వ వార్డు టీఆర్ఎస్ కౌన్సిలర్ దుర్గేష్ ఆరోపించారు. వినాయక నిమజ్జనం కోసం చెరువు వద్ద ఏర్పాట్లకు సంబంధించి రూ.2 లక్షలు ఆమోదానికి పెట్టడంతో సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. చెరువు వద్ద ఏలాంటి ఏర్పాట్లు చేయలేదంటూ, మా వద్ద ఫోటోలతో కూడిన ఆధారాలున్నాయని కాంగ్రెస్ కౌన్సిలర్లు రంగ సురేష్, హరికృష్ణ గౌడ్, రేఖా ప్రవీణ్‌లు అభ్యంతరం వ్యక్తం చేశారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలపై మమ్మల్ని సంప్రదించకుండా, ఏ జెండా అంశాలను ఏ ప్రాతిపదికన తయారు చేశారంటూ చైర్మన్ మల్లయ్య, కమిషనర్ అశ్రిత్ కుమార్‌లపై టీఆర్ఎస్ కౌన్సిలర్ నాగరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. బతుకమ్మ పండుగకు రూ.2 లక్షలు, దసరా ఏర్పాట్లకు రూ.2 లక్షలు అంచనా వ్యయంపై కూడా సభ్యులు అభ్యంతరం తెలిపారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలపై ఎన్ని సార్లు తీర్మాణాలు చేసినా, పనులు జరగకపోవడం ఏందని చైర్మన్ మల్లయ్యపై టీఆర్ఎస్ కౌన్సిలర్ సుమిత్ర సత్యం అవేదన వ్యక్తం చేశారు. ప్రతి వార్డుకు రూ.2 లక్షలను జనరల్ ఫండ్‌ను కేటాయ్దించడంపై సభ్యులు ఆమోదం తెలిపారు.

**బిల్లులు అపిందేవరో చెప్పండిః**

మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని పదే పదే చెబుతున్నా అధికార పార్టీ నాయకులు, చేపట్టిన పనులకు బిల్లులను చెల్లించకపోవడమేనా అభివృద్ధి అని కాంగ్రెస్ పార్టీకి చెందిన 17వ వార్డు కౌన్సిలర్ చిట్టిబాబు ప్రశ్నించారు. నా వార్డులో సుమారుగా రూ.40 లక్షల వరకు పనులు చేసినా, ఇప్పటివరకు ఎంబీ రికార్డు ఎందుకు చేయలేదో చెప్పాలని, బిల్లుల రికార్డు చేయకుండా ఏవరు అపుతున్నారో చెప్పాలంటూ అధికారులను నిలదీశారు. ఈ విషయంపై చైర్మన్ మల్లయ్యతో వాగ్వివాదం జరిగింది. దమ్ముంటే రాజీనామా చేయాలని, ప్రజా క్షేత్రంలో తెల్చుకుందామని, ప్రజల మద్దతు ఎవరికి ఉందో తెలుస్తుందని చిట్టిబాబు సవాల్ విసిరారు.

**సభలోకి చోచ్చుకొచ్చిన భర్తలుః**

మున్సిపల్ సర్వసభ్య సమావేశం జరుగుతుండగా కౌన్సిలర్ చిట్టిబాబు తన బిల్లులకు సంబంధించి ప్రస్తావించారు. ఈ క్రమంలో పక్క గదిలో ఉన్న అధికార పార్టీ కౌన్సిలర్ల భర్తలు, తనయులు సమావేశ మందిరంలోకి చోచ్చుకొచ్చారు. ఏ జెండా అంశాలపై చర్చ జరగకుండా ఒక్కసారిగా అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈక్రమంలో సభలోకి వచ్చేందుకు మీకు ఏలాంటి హక్కు ఉందని కాంగ్రెస్ కౌన్సిలర్లు అడ్డుచెప్పారు. దీంతో వారంతా పక్కనే కూర్చిలను సైతం చాంభర్‌లో పడేయడంతో ఉద్రిక్తత వాతావారణం నెలకొంది. వారంతా లోనికి చోచ్చుకొచ్చిన అధికారులు చూస్తు ఉండిపోయారే తప్పా, ఏలాంటి చర్యలకు పూనుకొకపోవడం విశేషం. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేస్తామని కాంగ్రెస్ కౌన్సిలర్‌లు చెప్పి అక్కడి నుండి బయటకు వచ్చేశారు.

### ఏడేళ్ల తెరాస పాలనలో...

# గుణాత్మక మార్పు



మొదటిపేజీ తరువాయి...

డి ఆర్.డి.ఓ. కార్యక్రమాలను సమీక్షిస్తూ ఆసరా పెన్షన్ల కు అర్హులైన వారు మిస్సయితే వెంటనే గుర్తించండని, రోల్ బ్యాక్ లో ఉన్న బీడీ కార్మికుల పెన్షన్ల ను కూడా క్లియర్ చేయిస్తానని అన్నారు. రూర్బన్ పథకం కింద మంజూరైన పాపన్నపేట, నిజాం పేట మండలాలకు రూ 30 కోట్లు అదనంగా మంజూరు ఇచ్చామన్నారు. ఆలాగే వైద్య ఆరోగ్య శాఖను సమీక్షిస్తూ మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పిస్తూ నియోజక వర్గాలు, జిల్లా కేంద్రాలు మెడికల్ హబ్ గా తీర్చిదిద్దుటకు కృషి చేస్తున్నామని, అందులో భాగంగా జిల్లా కేంద్రంలో 23 కోట్లతో క్రిటికల్ కేర్ యూనిట్ కు మంజూరు ఇచ్చామని, త్వరలో 400 పడకల తో మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తామని, దసరా తరువాత 57 పల్లె దవాఖానాలు ,16 బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేయనున్నామని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో వేయి మంది రెగ్యులర్ వైద్యులను త్వరలో నియమించనున్నామని ప్రతి పి .హెచ్.సి. కేంద్రాలకు వారిని నియమిస్తామని, 24 గంటలు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేవిధంగా, 3 నెలలకు సరిపడా అన్ని మందులు పి .హెచ్.సి. లలో ఉండే విధంగా చూస్తామని అన్నారు. నేడు ప్రభుత్వ దవాఖానాలు పటిష్ఠపరచడంవల్ల 80 శాతం కాన్పులు ప్రభుత్వాసుపత్రులల్లో జరుగుతున్నాయని అన్నారు. రేడియోలజీని మూడు మాసాలలో పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని మంత్రి ఆదేశించారు.విద్యాశాఖ ను సమీక్షిస్తూ మన ఊరు మన బడి క్రింద జిల్లలో 313 పాఠశాలలు ఎంపిక చేసి 134 కోట్ల వ్యయంతో మౌలిక వసతులు కల్పిస్తున్నామని, కాగా ఇప్పటి వరకు 209 పాఠశాలలో మాత్రమే పనులు చేపట్టడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ వెంటనే మిగతా పనులు చేపట్టని, ప్రతి వారం సమీక్షించవలసిందిగా అదనపు కలెక్టర్ కు సూచించారు. విద్యుత్ ను మొత్తం ప్రయివేట్ పరం చేయాలని కేంద్రం కుట్ర చేస్తుందని , బి.ఎస్.యెన్.ఎల్ , ఎల్ఐసి లాంటి బహుళ జాతి సంస్థలు అమ్మకానికి పెట్టిందని అన్నారు.మిషన్ భగీరథ ను సమీక్షిస్తూ ఎక్కడ పైప్ లైన్ లీకేజి జరిగినా గంటల వ్యవధిలో మరమ్మతులు జరగాలని, పాఠశాల, అంగన్వాడీ, ఆసుపత్రులు , వైకుంఠధామాలకు అంతరాయం కలుగకుండా నీళ్లు అందించాలన్నారు. కొత్తమండలాల్లో అద్దెభవనాలకు కిరాయిలు కట్టలేక పోతున్నామని ప్రజాప్రతినిధులు మంత్రి దృష్టికి తేగా 5 లక్షల చొప్పున నిధులు కేటాయించవలసినదిగా కలెక్టర్ ను ఆదేశించారు. మెదక్ కు రైలు రావడం రాష్ట్ర ప్రభుత్వం చొరవేనని, భూసేకరణకు ప్రభుత్వమే డబ్బులు చెల్లించిందని, రైల్వే లైన్ కు మూడొంతులు రాష్ట్ర ప్రభుత్వమే భరించిందని మంత్రి అన్నారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు పద్మా దేవేందర్ రెడ్డి, మదన్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు చంద్ర గౌడ్, జిల్లా కలెక్టర్ హరీష్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా పరిషద్ సి.ఈ.ఓ. శైలేష్, జెడ్.పి .టి.సి. లు, ఎం.పి పిలు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని పల్లెల్లో.. మద్యం చిచ్చు..!

మొదటిపేజీ తరువాయి...

దౌల్తాబాద్, సెప్టెంబర్ 22,మేజర్ న్యూస్ : పచ్చని పల్లెల్లో బెల్ట్ షాపులు చిచ్చుపెడుతున్నాయి. కూలీలు మద్యానికి బానిసై. తమ కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారు. గ్రామాలు, తండాల్లో పుట్టగొడుగుల్లా వెలుస్తున్నా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఎక్కువగా కిరాణ షాపుల్లోనే దందా జరుగుతున్నా స్పందించడం లేదు. లాభాలు అధికంగా వస్తుండడంతో ఒక్కో గ్రామంలో 5 కంటే ఎక్కువగానే బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. దౌల్తాబాద్ మండల వ్యాప్తంగా బెల్ట్ షాప్ లేని గ్రామం లేదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. వైన్స్ షాపుల యజమానులు మద్యాన్ని ఊరూరా సరఫరా చేస్తున్నారు. మద్యం అధికంగా విక్రయించాలని ప్రభుత్వం ఎక్సైజ్ అధికారుల ద్వారా ఒత్తిడి తీసుకురావడంతో మద్యం వ్యాపారులు సిండికేట్ గా మారి ఊరూరా బెల్ట్ షాపులు పెట్టి మరీ విక్రయాలు జరుపుతున్నారు. పల్లెల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది. ఎక్కడ పడితే అక్కడ యథేచ్ఛగా మద్యం లభిస్తోంది. దీంతో పల్లెలు, మారుమూల గ్రామాలు మత్తులో జోగుతున్నాయి. ఫలితంగా పలువురు అప్పు చేసి తాగడంతో కాపురాలు వీధిపాలవుతున్నాయి.మండలంలోని పల్లెల్లో బెల్ట్ షాపులు దర్జాగా నడుస్తున్నాయి. అనుమతులు పొందిన వైన్స్ షాపుల నుంచే మద్యం బెల్ట్ దుకాణాలకు తరలుతున్నట్లు నిఘావర్గాలు పేర్కొంటున్నాయి. ఎక్సైజ్ శాఖ నుంచే బెల్ట్ దుకాణాల నిర్వహణకు ప్రోత్సాహం ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామాలు, తండాల్లో బెల్ట్ షాపులు కొనసాగుతూ ప్రజలు మత్తులో చిత్తవుతున్నా.. నిరోధించాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు. ఒకవైపు బెల్ట్ షాపులపై ఉక్కుపాదం మోపుతున్నా మని పోలీసులు ప్రకటిస్తుండగా.. మరోవైపు మండలంలోని 24 గ్రామాల్లో యథేచ్ఛగా మద్యం అమ్మకాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఒక్కో గ్రామంలో రెండు నుంచి నాలుగు వరకు బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయి. చిన్న గ్రామాల్లో 2 నుంచి 3 దుకాణాలు, పెద్దగ్రామాల్లో 4 నుంచి 6 వరకు కొనసాగుతున్నాయి. బెల్ట్ షాపుల్లో మద్యం ఎమ్మార్పీ కంటే రూ.10 నుంచి రూ. 30వరకు అధికంగా విక్రయిస్తున్నారు. మద్యం కొనుగోలు చేయాలంటే మండల కేంద్రానికి వెళ్లాలి. దీంతో ఉన్న గ్రామాల్లోనే బెల్ట్ షాపులు అందుబాటులో ఉండటంతో ఎక్కువ ధర అయినా అక్కడే కొనుగోలు చేసి మద్యం ప్రియుల జేబులు గుల్ల చేసుకుంటు న్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించు కోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. మద్యం పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతోంది. ఊరూరా బెట్టుషాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. దీంతో పొద్దంతా పనిచేసి సంపాదించిన సొమ్మును మద్యానికి వెచ్చిస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తుండటంతో యువత పెడదారి పడుతోంది. మండలంలో పలు గ్రామాలలో మద్యం అమ్మకాలు లక్షల రూపాయల్లో జరుగుతున్నాయి. వైన్స్ షాపులు, వైన్స్ యజమానులు, ఎక్సైజ్ పోలీసు అధికారుల అండదండలతో మండల వ్యాప్తంగా బెల్టాపులు ఏర్పాటవుతున్నాయి.

ప్రభుత్వం.. ఎక్సైజ్ అధికారుల ద్వారా మద్యం వ్యాపారులపై ఒత్తిడి తీసుకురావడంతో వారు సిండికేట్ గా మారి ఎక్కువ ధరకు ఊరూరా బెల్ట్ షాపులు పెట్టి అనధికారికంగా అమ్ముతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

# గులాబి పార్టీ కార్యకర్తలకే ఇండ్లు

మొదటిపేజీ తరువాయి...

కొండపాక మేజర్ న్యూస్.మండలం లోని కొండపాక , దుద్దేడ, జప్తి నాచారం, ఖమ్మంపల్లీ గ్రామాలలో ఇటీవల పంపిణీ చేసిన రెండు పడకల గదుల ఇండ్ల టిఆర్ఎస్ పార్టీ అనుచరులకి ఇచ్చారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు పంపిణీలో ఏకంగా గ్రామ సభ తీర్మానం చేసి అధికారులు గ్రామంలో నిరుపెదల జాబితా లో అవకతవకలు జరిగాయని, రాత్రికి రాత్రే అర్హుల జాబితాలోని పేర్లను తీసివేసి తన అనుచరులకు కేటాయించి అర్హుల నోట్లో మట్టి కొట్టారని కేవలం టిఆర్ఎస్ నాయకులకే గృహాలు కేటాయినీచరని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర కన్వీనర్ కొండపాక విజయ్ కుమార్ మండిపడ్డారు. గురువారం మండల తహశీల్దారు కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి వినతి పత్రం సమర్పించారు. న్యాయ బద్దంగా రావాల్సిన ఖిఅ, ఖీఖీ 50% వాట, మైనారిటీ లకు 7% వాట ఎందుకు అమలు చేయలేదో చెప్పాలన్నారు. ఃఅ లలో కూడా అత్యంత నిరుపేదలకు అన్యాయం జరిగిందని, వెంటనే అన్ని గ్రామాలలో మళ్ళీ విచారణ జరిపి చేసి నిజమైన పేదలకు ఇండ్ల పంపిణీ చేయాలని స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు . లేనిపక్షంలో అర్హుల తో కలిసి పెద్ద యెత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ

## తెలంగాణ సంస్కృతికి చిహ్నం బతుకమ్మ
## టి ఎస్ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి



మార్కుక్ మేజర్ న్యూస్: తెలంగాణ సంస్కృతికి ప్రత్యేక అయిన బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రతి ఏ ట తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ గారు తెలంగాణ ఆడబిడ్డలందరికీ బతుకమ్మ పండుగ సందర్భంగా చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు ఈ సంవత్సరం కూడా రూపాయలు 339కోట్ల రూపాయలతో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది అన్నారు అందులో భాగంగానే గురువారం మర్కుక్ మండలంలోని ఆడబిడ్డలందరికీ బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అనంతరం అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ కార్డులను పంపిణీ చేసిన టి ఎస్ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి గారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అన్నారు, ఈ సంవత్సరం 339 కోట్ల రూపాయలతో తెలంగాణ రాష్ట్రంలోని ఆడబిడ్డలకి బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు, తెలంగాణ రాష్ట్రం ప్రత్యేకంగా ఏర్పడిన తర్వాత ప్రపంచవ్యాప్తంగా బతుకమ్మ పండుగకు మరింత గుర్తింపు దక్కిందన్నారు, ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని నేతన్నలకు జీవన ఉపాదితో తోపాటు మరింతగ నేతన్నలకు చేయూత ఇవ్వడం జరిగిందన్నారు, మహిళల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అనేక రకాల పథకాలను తీసుకువచ్చి వాటిని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారన్నారు షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి కేసీఆర్ కిట్టు వితంతు పెన్షన్ ఒంటరి మహిళ పెన్షన్ అమ్మ ఒడి పథకాలతో పాటు సంస్కృతి సాంప్రదాయలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ గారు పెద్దపీట వేస్తున్నారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అనేక రకాల అభివృద్ధి సంక్షేమ ఫలాలను రైతులకు రైతు బీమా రైతు బంధు 24 గంటల ఉచిత కరెంటు రైతులు పండించిన పంటలను గిట్టుబాటు ధర కల్పిస్తూ కొనుగోలు పంటలను చేయటం , కాళేశ్వరం కొండపోచమ్మ సాగర్ మల్లన్న సాగర్ లాంటి నిర్మాణం చేసి మండుటన్నెల్లో సైతం రైతుల పొలాల్లోకి గోదావరి జలాలను పారిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ గారిది అన్నారు ప్రతి గ్రామంలో ప్రతి గడపకు అభివృద్ధి సంక్షేమ ఫలాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ కూడా అవినీతికి తావు లేకుండా నేరుగా ప్రజలకు అందిస్తుందన్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందిస్తున్నారన్నారు, భారతదేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదన్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ గారు పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు, ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వులు చూడాలనే ఆశయంతో అనేక రకాల సంక్షేమ ఫలాలను ప్రవేశపెట్టి నిరంతరంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారన్నారు, భారత దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో 57 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ గారు పెద్ద కొడుకుల 2016 రూపాయల పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు, పెన్షన్ తీసుకుంటున్న ప్రతి లబ్ధిదారుల ముఖంలో సంతోషం కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అన్నారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు, కానీ కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ సర్కార్ రైతుల బావుల వద్ద మోటార్లకు మీటర్లు వేసి తెలంగాణ రైతాంగం యొక్క నడ్డి వీరిచే ప్రయత్నం చేస్తుందన్నారు, కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ దేశంలోని ఆస్తులను అమ్మకానికి పెట్టిందని విమర్శించారు. అంతర్జాతీయ మార్కెట్లో రూపాయి విలువ పూర్తిగా పతనం కావడానికి కారణం కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ అన్నారు, నిత్యవసర సరుకుల ధరలు పెట్రోల్ డీజిల్ గ్యాస్ లాంటి అనేక రకాల నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుకున్నయన్నారు దానికి కారణం కేంద్రంలోని నరేంద్ర మోడీ అనాలోచిత పరిపాల పరిపాలన విధానాలు మాత్రమే అని అన్నారు. కుల మతాల పేరుతో రాజకీయ లబ్ధి పొందడమే బిజెపి యొక్క లక్ష్యమని
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై అవాకులు చవాకులు పేల్చుతున్న బిజెపి నాయకులకు తెలంగాణ రాష్ట్ర ప్రజలు సరైన సమయంలో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు,
కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ , ముజామిల్ ఖాన్ ప్రత్యేక గడ అధికారి ముత్యంరెడ్డి,ఎంపీపీ పాండు గౌడ్, జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మర్కుక్ మండల తెరాస అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి టటనీ విజయేందర్ రెడ్డి తెరాస ప్రజా ప్రతినిధులు తెరాస నాయకులు ప్రజలు లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

# ఆసరా పెన్షన్లతో లబ్ధిదారులకు భరోసా

తొగుట మేజర్ న్యూస్: తెలంగాణా ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పెన్షన్లతో నిరుపేదలైన లబ్ధిదారులకు భరోసా కలుగుతుందని మండల టీఆరెస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాం రెడ్డి తెలిపారు. తొగుట మండలంలోని బండారుపల్లి , తుక్కాపూర్ గ్రామాల్లో అసరా పెన్షన్ల కార్డులను రాం రెడ్డి తొగుట వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమం లో ఆసరా పింఛన్లు ఎంతో భరోసా ఇస్తున్నాయని సీఎం కేసీఆర్ స్పూర్తితో దేశవ్యాప్తంగా తెలంగాణ పథకాలు ఆమలు అవుతున్నాయని అభివృద్ధి, సంక్షేమం లో తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 57 ఏళ్ళు నిండిన వారికి పింఛన్లు అందించిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. తెలంగాణ స్పూర్తితో ఇతర రాష్టాలలో తెలంగాణ తరహా పథకాలను అమలు చేస్తున్నారన్నారు. తెలంగాణ లో మాత్రమే బీడీ కార్మికుల కు, ఒంటరి మహిళలకు పింఛన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు కుంభం శారదా రఘోత్తం రెడ్డి, , సిరినేని గోవర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, ఉప సర్పంచ్ లు రమేష్, లింగాల లలిత, మార్కెట్ కమిటీ, ఆత్మ కమిటీ డైరెక్టర్లు కిరణ్ కుమార్ రెడ్డి, సతీష్, వార్డు మెంబర్లు బొయిని బాలరాజు, మంతూరు లక్ష్మీ, చెరుకు రేణుక,







బొయిని మురళి, నాయకులు బోడగం పరమేశ్వర్ రెడ్డి, కొల శ్రీకాంత్ గౌడ్, చెరుకు లక్ష్మారెడ్డి, దాసరి పర్శరాములు, కొల వెంకట స్వామి, కొల శ్రీనివాస్, ప్రవీణ్, ప్రశాంత్ లింగాల స్వామి, గ్రామ సెక్రెటరీ లు తదితరులు ఉన్నారు.

# టిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం

**మండల టీఆరెస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాం రెడ్డి**

తొగుట మేజర్ న్యూస్: మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో టిఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బండారుపల్లి లో అనారోగ్యంతో టిఆర్ఎస్ కార్యకర్త లింగంపల్లి భూపాల్ మరణించగా వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ కుంభం శారదా రఘోత్తం రెడ్డి, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు సిరినేని గోవర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్యలతో కలిసి గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబాన్ని ఓదార్చారు. అనంతరం అయిదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. చురుకైన కార్యకర్తగా ఉండే భూపాల్ మరణం చాలా బాధాకరమని వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. భూపాల్ మరణంతో భార్య లత, కుమార్తెలు సింధూజ, శ్రీజ, భవానీ లు అనాధాలయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మృతుని కుటుంబాన్ని



పరామర్శించిన వారిలో మార్కెట్ కమిటీ, ఆత్మ కమిటీ డైరెక్టర్లు కిరణ్ కుమార్ రెడ్డి, సతీష్, నాయకులు బోడగం పరమేశ్వర్ రెడ్డి, కొల శ్రీకాంత్ గౌడ్, దాసరి పర్శరాములు, కొల వెంకట స్వామి, కొల శ్రీనివాస్, ప్రవీణ్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

# ప్రతి నీరు పేదింటికి పెద్ద కొడుకులా ముఖ్యమంత్రి కేసిఆర్

**టిఆర్ఎస్ మండల యువ నాయకులు తిప్పరబోయిన స్వామి**

మిడిదొడ్డి.. మేజర్ న్యూస్ : నీరు పేదల పేదింటికి పెద్ద కొడుకులా సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం 57 ఏండ్లు నిండిన వారికి పింఛన్లు అందించి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూన్నాడని టిఆర్ఎస్ మండల నాయకులు తిప్పరబోయిన స్వామి అన్నారు. గురువారం అక్బర్ పెట గ్రామంలో విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ రాష్ట్రంలో పింఛన్లు మంజూరు చేశారన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తున్న ఏకైక సీఎం కేసీఆరే అన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు.రైతుల కొరకు రైతు బందు.రైతు భీమా పథకాలు చేపట్టిన గొప్ప వ్యక్తి అని తెలిపారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు ద్వారా రైతుల పంటలకు నీరు ఇవ్వడంతో రైతుల కళ్లలో ఆనందం కనపడుతుందన్నారు.

నిరుపేద కుటుంబాల ఆడ బిడ్డలకొరకు కళ్యాణ లక్ష్మి. షాదీముబారక్ ఇలా మంచి పథకాలు చేపట్టారని తెలిపారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న ఏకైక వ్యక్తి మన ముఖ్యమంత్రి ఇలాంటి ముఖ్యమంత్రి ఉండడం తెలంగాణ ప్రజల అదృష్టం అని తెలిపారు.

# ఆసరా పెన్షన్ కార్డులను పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్

గజ్వేల్, మేజర్ న్యూస్; గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ లక్ష్మాపూర్ గ్రామ సర్పంచ్ కొల్చేల్మ స్వామి గురువారం లబ్ధిదారులకు ఆసరా పెన్షన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఆసరా పెన్షన్ వృద్ధులకు,వితంతువులకు,వికలాంగులకు ఆసరాగా మారిందని తెలిపారు.లక్షలాది మంది ప్రజలకు,వృద్ధులకు,ఒంటరి మహిళలు,వికలాంగులకు,బీడీ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం ఆసరా పెన్షన్లను ఇస్తుందన్నారు.ఆసరా పింఛన్తో నేడు లక్షలాది మంది వృద్ధులు,వికలాంగులు,తెలంగాణ ప్రాంత ప్రజలు ఎవరిమీద ఆధారపడకుండా తమ జీవితాన్ని ఆనందంగా గడుపుతున్నరన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి స్వామి,వార్డు మెంబర్ జూకంటి రాములు తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తలకు అండగా టీఆర్ఎస్ పార్టీ

- ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి
- టీఆర్ఎస్ పార్టీ సభ్యత్వమున్న ప్రతి కార్యకర్తలకు ప్రమాద భీమా
- మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



గజ్వేల్, మేజర్ న్యూస్; కార్యకర్తలకు ఎల్లప్పుడూ టీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని పార్టీ సభ్యత్వం కల్గివున్న ప్రతి కార్యకర్తకు ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించిందని పార్టీ కార్యకర్తలు ప్రమాదవశాత్తు చనిపోతే వారి కుటుంబసభ్యులకు అండగా నిలిచేందుకు ఈ ప్రమాద భీమా సదుపాయం కల్పిస్తున్నట్లు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రతాప్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ తెలిపారు.గజ్వేల్ మండలము బయ్యారం గ్రామానికి చెందిన చింతకింది స్వామి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందడం జరిగింది.అతనికి టీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండటంతో ప్రమాద భీమా తీసుకురావడం జరిగిందని అన్నారు.ఇందుకు సంబంధించి రెండు లక్షల చెక్కును సర్పంచ్ మద్దూరి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం తెరాస మండల అధ్యక్షుడు బెండే మధు,జడ్పీటీసీ మల్లేశంతో కలిసి మృతుని భార్య చింతకింది శ్యామలకి అందచేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెరాస పార్టీ అధ్యక్షులు,సీఎం కేసీఆర్ పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉండేందుకే ఈ భీమా సదుపాయం కల్పించినట్లు తెలిపారు.పార్టీ సభ్యత్వం పొంది ప్రమాదవశాత్తు చనిపోయిన ప్రతి కుటుంబానికి పార్టీ పక్షాన ఇన్సూరెన్స్ చేసి 2 లక్షల ప్రమాద బీమా ఇస్తున్నట్లు వారు తెలిపారు.గజ్వేల్ మండలంలో చాలా మంది కుటుంబాలకు ఈ ఇన్సూరెన్స్ చెక్కులు అందచేయడం జరిగిందని అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక ప్రక్క సంక్షేమం,అభివృద్ధికి పాటుపడుతూనే మరోపక్క కార్యకర్తల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని అన్నారు.గజ్వేల్ నియోజకవర్గము అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనిస్తోందని అన్నారు.ఈ సందర్భంగా ఆపద సమయంలో అండగా నిలిచిన తెరాస పార్టీకి ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటామని మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కృష్ణా గౌడ్,మండల నాయకులు దయాకర్ రెడ్డి,తాటికొండ మధుసూదన్ రెడ్డి,టౌన్ ప్రెసిడెంట్ నవాజ్ మీరా,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి,తెరాసవై మండల అధ్యక్షుడు కుమార్,మహిపాల్ రెడ్డి,పిడిచేడ్ నర్సింహారెడ్డి,తెరసవి అధ్యక్షుడు మోహన్ బాబు,కార్యకర్తలు,గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

# మోసం చేసి ప్లాట్ అమ్ముకున్న వారిపై పిర్యాదు

మనోహరబాద్ :సూర్య మేజర్ న్యూస్ :-తనతో పాటు భాగస్వామ్యం తో ప్లాట్ కొనుగోలు చేసిన వ్యక్తి తనకు తెలియకుండా విక్రాయించగా బాధితుడు స్థానిక పోలీసులకు పిర్యాదు చేసాడు. ఎస్ఐ రాజుగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ కు చెందిన రామ్ ప్రసాద్ మధుసూదన్ రావు అనే వ్యక్తి తో కలిసి కూచారం గ్రామంలో వేయి గజాల చొప్పున తొమ్మిది ప్లాట్స్ కొనుగోలు చేసాము. ఈ ప్లాట్స్ లో తాము ఇద్దరితో పాటు మరో వ్యక్తి వెంకటేష్ యాదవ్ ముగ్గురం భాగస్వాములం అయితే ప్లాట్ నెంబర్ 242 లోని ప్లాట్ నా పేర, మధుసూదనరావు ఇద్దరి పేర్లపై ఉంది. వీరపు నీని గారి పేర్ల మీద కలదు. నాకు పాట్నర్ షిప్ కలిగిన ప్లాట్ ను మధుసూదనరావు వెంకటేష్ యాదవ్ఃకుమ్మరి వెంకటేశ్వర్లు సహాయంతో వేరే వ్యక్తికి విక్రాయించారు. మా యొక్క ప్లాట్ భాగస్వామ్యం హక్కు గడువు ముగియకున్నా నన్ను మోసం చేసి విక్రయించినందున వారిపై చర్యలు తీసుకోవాలని బాధితుడు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజుగౌడ్ తెలిపారు.

# సెంట్రింగ్ చోరీ పోలీసులకు పిర్యాదు కేసు నమోదు

మనోహరాబాద్ :సూర్య మేజర్ న్యూస్ :- ఇంటినిర్మాణం ఆర్డర్ నిమిత్తం నిర్మాణ సామాగ్రి నిర్మాణ ప్రదేశంలో ఉంచి తెల్లవారి వచ్చి చూడగా తన సామాగ్రి కన్పించడం లేదని ఎవరో దొంగలించారాని మనోహరాబాద్ పోలీసులకు పిర్యాదు అంధగా ఎస్ఐ రాజుగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రం మనోహరాబ్ లో ఇంటి నిర్మాణం నిమిత్తం తూప్రాన్ కు చెందిన ప్రణయ్ అనే వ్యక్తి తన యొక్క సెంట్రింగ్ సామాను నిర్మాణం స్థలంలో ఈ నెల 8వ తేదీన ఉంచాడు. 9వ తేదీన ఉదయం వచ్చి చూడగా తన నిర్మాణ సామాగ్రి కనపడలేదు చుట్టుపక్కల పక్కగ్రామాలలో వెతికినా లభ్యం కాలేదు. వాటి విలువ 30 వేల వరకు ఉంటుందని తెలిపారు.సామాగ్రి వెతికినా దొరకకపోవడంతో గురువారం పోలీసులకు పిర్యాదు చేయగా పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజుగౌడ్ తెలిపారు.

# గంజాయి వాడకం అరకట్టాలి

- మండల సర్వసభ్య సమావేశంలో తీర్మానం
- వాడి వేడిగా మండల సర్వసభ్య సమావేశం



మేజర్ న్యూస్,నంగునూరు:-నంగునూరు మండలంలో గంజాయి వాడకం పెరుగుతోందని, యువత మత్తు పదార్థాలను సేవించి పెడదారిన పడుతున్నారని ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నంగునూరు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ జాప అరుణాదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. నంగునూరు మండలంలో అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపుల్లో ఇష్టారీత్య ధరలు వసూలు చేస్తున్న ఎక్సైజ్ అధికారులు స్పందించడం లేదని సర్పంచులు కమలాకర్ రెడ్డి, తిప్పని రమేష్, ఎంపీటీసీ సభ్యులు సమావేశం కు హాజరైన ఎక్సైజ్ అధికారులను ప్రశ్నించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హెడ్ కానిస్టేబుల్ వివరణ ఇచ్చారు.నంగునూరు మండలంలో వివిధ పాఠశాలలో పెడుతున్న మధ్యాహ్న భోజనం సక్రమంగా వడ్డిస్తలేరని మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు కర్ణ కంటి రేణుక సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. మధ్యాహ్న బిల్లులు సక్రమంగా రాకపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ మధ్యనే పెండింగ్ బిల్లులు వచ్చాయని పర్యవేక్షణ చేస్తామని సిఆర్పి మోహన్ బాబు జవాబు ఇచ్చారు. ఆర్టీసీ నివేదిక చదువుతుండగానే సర్పంచులు, ఎంపీటీసీలు మూకుమ్మడిగా ఆర్టీసీ అధికారి గోపాల్ పై విరుచుకుపడ్డారు. గతంలో 24 ట్రిప్పులు ఉన్న ఆర్టీసీ బస్ సర్వీస్ లను తగ్గించి వేయడంతో విద్యార్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి. రహీం ప్రశ్నించారు. విద్యార్థులకు అనుగుణంగా బస్సులు నడపడంతో పాటు రాత్రి వేళల్లో రద్దు చేసిన బస్సులను పునరుద్ధరించేందుకు ఆర్టీసీ డిఎం దృష్టికి తీసుకు వెళ్తానని వివరణ ఇచ్చారు. మండల సర్వసభ్య సమావేశానికి హాజరుకాని ఐదు శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని మండల సభ తీర్మానించింది. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు బద్దిపడగ కిష్టారెడ్డి, సొసైటీ చైర్మన్లు ఎల్లంకి మహిపాల్ రెడ్డి,కోల రమేష్ గౌడ్, ఇంచార్జి ఎంపీడీవో వేణుగోపాల్, తహశీల్దార్ దీపక్ నాయక్, అధికారులు గీత, వేణుగోపాల్, సింధూజ, రమాదేవి, శశాంక్, నర్సింగా రావు, రాజు, ఆంజనేయులు, సర్వర్ పాషాలు వారి నివేదికలను చదివి వినిపించారు. సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ ఖేడ్ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా బైండ్ల కృష్ణ నియామకం




నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నేషనల్ హ్యూమన్ రైట్స్ సంగారెడ్డి జిల్లా అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం నారాయణఖేడ్ లో నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగపల్లీ హుస్సేన్ ఆదేశాలు జిల్లాలో అన్ని మండల్ డివిజన్ జిల్లా కమిటీలు పూర్తి స్థాయిలో నియమించాలని ఆదేశించారు వారి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహీం ప్రధాన కార్యదర్శి వై పండరీల ఆధ్వర్యంలో నారాయణ్ ఖేడ్ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన సమావేశంలో గతంలో వివిధ సంఘాలలో పనిచేసిన అనుభవము ఉన్న బైండ్ల కృష్ణ ను నారాయణ్ ఖేడ్ డివిజన్ ప్రధాన కార్యదర్శి గా నియమిస్తూ పత్రికా ప్రకటన తెలపడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షులు రహీం ప్రధాన కార్యదర్శి వై పండరీలు మాట్లాడుతూ నారాయణ్ ఖేడ్ డివిజన్ పరిధిలోని వివిధ అన్ని డివిజన్లలో మండలాల్లో గ్రామాల్లోని విద్య వైద్యం ఆరోగ్యం న్యాయం రెవెన్యూ రైతు మహిళ ప్రజల సమస్యల పై స్పందించి విద్యార్థులకు ప్రజలకు న్యాయం చేయాలని తెలిపారు నూతనంగా నియమకమైన డివిజన్ ప్రధాన కార్యదర్శి బైండ్ల కృష్ణ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం ఇచ్చిన అధ్యక్షులకు ప్రధాన కార్యదర్శి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది. నారాయణ ఖేడ్ డివిజన్ ప్రధాన కార్యదర్శి గా ఖేడ్ డివిజన్ ప్రజల సమస్యల పైన పోరాడుతు నా వంతు కర్తవ్యంగా బాధ్యతాయుతంగా మానవ హక్కుల సంఘం యొక్క నియమాలను ఎల్లప్పుడూ పాటిస్తూ నడుచుకుంటానని నడుచుకొని ప్రజల విద్యార్థుల మహిళల విద్యార్థుల సమస్యలు పైన పోరాడుతానని సేవా దృక్పథంతో ముందుకు వెళ్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తయ్యబ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ బడుల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరం

## - మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త



గజ్వేల్, మేజర్ న్యూస్; ప్రభుత్వ బడుల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరమని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ.రాజమౌళి గుప్త పేర్కొన్నారు.గురువారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సంగాపూర్ లో ఓ స్వచ్ఛంద రౌండ్ టేబుల్ సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన పాఠశాల భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మనబడి కార్యక్రమంతో ప్రభుత్వ బడుల రూపురేఖలు మారిపోతున్నాయని,ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన అందించేందుకు సీఎం కేసీఆర్ ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు స్పష్టం చేశారు.బడులలోని విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు పడనుందని,విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీస్తూ వారిని చక్కటి పౌరులుగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.విద్యను పొంది ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నింటికీ మూలం విద్య అని గుర్తించాలని సూచించారు.విద్యాదానం గొప్పదని,ఇందుకు ముందుకు వస్తున్న దాతలకు తమ వంతు పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు.గ్రామీణ విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతూ ప్రోత్సహిస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా నిలిచి ఆదరించాలని అన్నారు.ప్రభుత్వ బడులను కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని వివరించారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దిన్,కౌన్సిలర్లు శ్యామల మల్లేష్ యాదవ్,లక్ష్మి కిషన్ రెడ్డి,మండల విద్యాధికారి సునీత,టిఆర్ఎస్ బాధ్యులు ఎక్బాల్,మాజీ సర్పంచ్ జహీర్,పాఠశాల హెచ్ఎం శ్యామల,దాత డాక్టర్ పగిడిపాటి దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

## – టిపిసిసి సభ్యులు మున్నూరు కిషన్



రేగోడు మేజర్ న్యూస్ :కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రెండవ సారి నియామకమైన టిపిసిసి సభ్యులు మున్నూరు కిషన్ అన్నారు .గురువారం రేగోడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రెండవ సారి టిపిసిసి సభ్యులు గా నియామకమైన ఆయనకు పార్టీ శ్రేణులు పూల మాలలు , శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ప్రతి కార్యకర్త ,పార్టీ శ్రేణులు కలిసి సమిష్టిగా పనిచేయాలని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని దిమా వ్యక్తం చేశారు .మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహా నాపై నమ్మకం ఉంచి రెండోసారి పి సి సి బాధ్యతలు అప్పగించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు చోటు మియా,మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు నాగిరెడ్డి ,మండల కాంగ్రెస్ యూత్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ,సర్పంచులు సునీల్ కుమార్ ,నర్సింలు,నాయకులు రామా గౌడ్ ,చిద్రే కృష్ణ ,మల్లేశం పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# జన రంజక విజ్ఞాన' రచయిత దోర్భల బాలశేఖరశర్మకు

## తెలుగు విశ్వ విద్యాలయం కీర్తి పురస్కారం ప్రదానం



రామాయంపేట మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా రామాయంపేటకు చెందిన ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్, పత్రికా సంపాదకుడు, పాపులర్ సైన్స్ రచయిత, కవి దోర్భల బాలశేఖరశర్మ '2019 సంవత్సరం రాష్ట్ర పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయ కీర్తి పురస్కారాన్ని' బుధవారం నాడు హైదరాబాద్ లో అందుకున్నారు. వారితోపాటు సాహిత్య రంగంలోని వివిధ ప్రక్రియల్లో విశేష కృషి చేసిన పలువురు ప్రముఖులు కూడా కీర్తి పురస్కారాలను అందుకున్నారు. యూనివర్సిటీలోని డాక్టర్ ఎన్. టి. ఆర్. కళా మందిరంలో ఈ అవార్డుల ప్రదాన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య తంగెడ కిషన్ రావు అధ్యక్షత వహించిన ఈ సభలో ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రెస్ అకాడమీ అధ్యక్షులు, ప్రసిద్ధ పత్రికా సంపాదకులు శ్రీ అల్లం నారాయణ, గౌరవ అతిథిగా తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్, ప్రముఖ జర్నలిస్ట్ బుద్దా మురళి పాల్గొని, తమ చేతుల మీదుగా అవార్డులను పై విజేతలకు అందచేశారు. ప్రతి ఏటా ఇచ్చే కీర్తి పురస్కారాలు కరోనావల్ల గత రెండేళ్లుగా వాయిదా పడుతూ వచ్చాయని, ఈ సంవత్సరం 2019 సంవత్సరం అవార్డులను బహూకరించినట్లు కిషన్ రావు తమ ప్రసంగంలో భాగంగా వెల్లడించారు. నిజాయితీ, నిబద్ధతతో వివిధ సాహిత్య, కళా రంగాలలో కృషి చేస్తున్న ప్రముఖులను తాము పూర్తి పారదర్శక దృష్టితో సేకరించి విజేతలను ఎంపిక చేశామని ఆయన అన్నారు. రాష్ట్రంలోని అద్భుత జానపద, శాయ కళా సంగీత రూపాలను ప్రోత్సహించడంలో భాగంగానే ఈ కార్యక్రమాన్ని విలక్షణ రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో ఈ విశ్వ విద్యాలయం విద్యార్థులే పాల్గొనడం విశేషం. విద్యార్థి డప్పు కళాకారులు ప్రదర్శించిన వాయిద్య ప్రదర్శన, శాయ సంగీత కార్యక్రమం సభను రంజింప చేశాయి. జన రంజక విజ్ఞాన (పాపులర్ సైన్స్) సాహిత్య ప్రక్రియలో కీర్తి పురస్కారం అందుకున్న బాలశేఖర శర్మ రామాయంపేటలో 1981 నుంచి 1985 వరకు ఈనాడు విలేకరిగా పనిచేశారు. 1985 నుంచి 2021 వరకు సుమారు మూడున్నర దశాబ్దాలపాటు ఉదయం, వార్త, నమస్తే తెలంగాణ పత్రికలలో ఫీచర్స్ జర్నలిస్టుగా పనిచేస్తూ, వేలాదిగా సైన్స్ వ్యాసాలు, పదుల సంఖ్యలో పుస్తకాలు ప్రచురించారు. పాపులర్ సైన్స్ రచనా రంగంలో తెలుగులో విశేష కృషి చేసిన అతి కొద్దిమంది రచయితలలో వీరొకరు కావడం రామాయంపేటకే గర్వ కారణంగా స్థానికులు భావిస్తున్నారు. కీర్తి పురస్కారాలు అందుకున్న ప్రముఖులలో మన దేశ మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు చిన్న తమ్ముడు మనోహర్ రావు (ఆధ్యాత్మిక సాహిత్యం), బాలాంత్రపు వెంకట రమణ (ప్రాచీన సాహిత్యం), ఆచార్య మాడభూషి సంపత్ కుమార్ (సాహిత్య విమర్శ), సంకేపల్లి నాగేంద్ర శర్మ (పరిశోధన), కూతురు రాం రెడ్డి (కథ), కవిరాజు (వచన కవిత), రామగిరి శివకుమార్ (కాల్పనిక సాహిత్యం), పి. ఎస్. నారాయణ (నవల్) ప్రభృతులు వున్నారు. విజేతలకు శాలువా, పూలకుండీ, పురస్కార పత్రంతోపాటు రూ.5116 నగదు బహూకరించారు. కాగా, మొత్తం 44 మంది సాహిత్య, కళాకారులు ఈ కీర్తి పురస్కారానికి ఎంపికయ్యారు.

# అనుమతి లేని ఆసుపత్రి సీజ్



సంగారెడ్డి సూర్య మెజర్ న్యూస్.. డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లాలో అనుమతులు లేని ఆసుపత్రుల కోసం వైద్యాధికారులు తనిఖీలు చేస్తున్నారు . జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి గాయత్రీ దేవి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న స్పర్శ స్కిన్ మరియు ఇఎన్టి , సిద్ధి హాస్పిటల్ , మరియు యుద్ధ డయాగ్నస్టిక్ సెంటర్ లను గురువారం సీజ్ చేయడం జరిగింది . సంగారెడ్డి జిల్లాలో అనుమతులు లేని ప్రైవేట్ ఆస్పత్రులు డయాగ్నస్టిక్ సెంటర్స్ పాలి క్లినిక్ లను ఫిజియో థెరపీ సెంటర్లపై చర్యలు తీసుకోవడానికి ప్రోగ్రామ్ ఆఫీసర్లను నియమించడం జరిగింది .

# బాధిత కుటుంబాలను పరామర్శించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పీ.చంద్రశేఖర్ రెడ్డి





నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని సిర్గాపూర్ మండల్ సిర్గాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చాకలి సాయిలు వాళ్ళ తండ్రి ఎల్లయ్య అనారోగ్యం తో ఉన్న విషయనీ తెలుసుకొని ఇంటికి వెళ్లి పరామర్శించిన డిసిసి ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్ రెడ్డి అలాగే సిర్గాపూర్ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు సంతోష్ రావు తల్లి ఇటీవల మరణించారు ఈ విషయనీ తెలుసుకొని ఇంటికి వెళ్లి పరామర్శించిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ.చంద్రశేఖర్ రెడ్డి వారి వెంట జలీల్ సెట్ తేజరావ్ పాటిల్ శంకర్ రెడ్డి విట్టల్ రావు యాదవ్ రావు జ్ఞానోభా విఠల్ రావు పరుశురాం నాయక్ మాజీ ఎంపిటిసి అర్జున్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రహరీ గోడ ధ్వంసం కేసు నమోదు

మనోహరబాద్ మేజర్ న్యూస్ :- తమ ప్రహరీ గోడ ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బాధితుడు పోలీసులను ఆశ్రయించారు మండల పరిధిలోని తుపాకుల పల్లి గ్రామానికి చెందిన సత్యనారాయణ, నాగభూషణం, శ్రీశైలం,ఎల్లెం,మల్లేష్,కోమురెల్లి మరియు వారి అనుచరులు తన షెడ్ లోకి బుధవారం రాత్రి 9 గంటలకి ప్రవేశించి కట్టిన గోడ నీ అక్రమంగా కుల గొట్టరని అడ్డుగా వెళ్లిన సెక్యూరిటీ సిబ్బంది నీ ఇష్టను సారంగా బూతులు తిడుతూ దాడికి పాల్పడ్డారని ఈ దాడిలో తన ఎడమ కాలికి గాయం అయిందని ఆసుపత్రిలో ఉన్నాడని ఫిర్యాదారుడు పేర్కొన్నాడు. గతంలో కూడా ఈ విషయం పై రెండుసార్లు కేసు పెట్టడం కూడా జరిగిందని ఆయన వారి అక్రమాలకు అడ్డు లేకుండా పోతుందని తన గోడలు కులవట్టిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారుడు ఆనంద్ పేర్కొన్నారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజు గౌడ్ తెలిపారు.

# తెరాస ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం

## ఎంపీపీ –పురం నవనీతరవిముదిరాజ్



మనోహరాబాద్ :సూర్య మేజర్ న్యూస్ :-తెరాస ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం జరుగుతుందని ఎంపీపీ పురం నవనీతరవి తెలిపారు.ఎన్నో సంవత్సరాలనుండి మండలంలోని కల్లకల్, ముప్పిరెడ్డిపల్లి, కూచారం, జీడిపల్లి గ్రామాలలో పరిశ్రమల ఏర్పాటుతో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు ఎట్టకేలకు ముఖ్యమంత్రి కెసిఆర్,మంత్రి హరీష్ రావు ల సహకారం తో పరిష్కారం కాబోతున్నందుకు వారికీ మండల ప్రజల తరపున ప్రాత్యేక కృతజ్ఞతలు తెలియచేసినట్లు ఎంపీపీ పురం నవనీతరవిముదిరాజ్ తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ గతంలో కాగితాలకే పరిమితం అయినా ప్లాట్ల సమస్య పరిష్కారం అవుతునందుకు సంతోషంగా ఉందని తెలిపారు. అదేవిదంగా మండల అభివృద్ధి కి మరిన్ని నిధులు కేటాయించాలని మంత్రి హరీష్ రావు, జడ్పీ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్ లను కోరగా సానుకూలంగా స్పందిస్తూ నిధులు మంజూరుకు మంత్రి హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు.

